# విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



TGTEL/25/A0977

# తొవ్వ

స్వేచ్ఛగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి




## తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో 17న పిలుపునిచ్చిన రైల్‌రోకో కు న్యాయవాదుల మద్దతు..


తెలంగాణ జాగృతి లీగల్ సెల్ కన్వీనర్ నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం తన నివాసంలో ఆవిష్కరించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత...


సంపుటి : 1 | సంచిక : 328 | శనివారం 05-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.




# బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ యుద్ధం

- బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేందుకు కాంగ్రెస్ కూడా పక్కా వ్యూహం
- రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ప్రాజెక్ట్ సాగుతుందని బీఆర్ఎస్ ఆరోపణ






**మహబూబ్ నగర్, జులై 4 : తెలంగాణలో బనకచర్లపై పొలిటికల్ ఫైట్ ఇప్పుడప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ రగడ పీక్స్‌కు చేరుకుంది. రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగుతోందని బీఆర్ఎస్ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాము ఈ అంశాన్ని లేవనెత్తే వరకు అసలు ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదని కారు పార్టీ కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తోంది.ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలంగాణ ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మరింతగా తప్పుబడుతోంది. చర్చల అంశాన్ని చూపించి కాంగ్రెస్‌ని ఇరుకున పెట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ఏపీతో చర్చలు జరపడం సరికాదని.. ముందు అపెక్స్ కమిటీ సమా వేశం నిర్వహించాలని కేంద్రాన్ని**

కోరాలని డిమాండ్ చేస్తోంది. అయితే ఈ అంశంలో బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేందుకు కాంగ్రెస్ కూడా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు మీద అసెంబ్లీలో చర్చకు సిద్ధమా కేసీఆర్..? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గోదావరిలోకి 3 వేల టీఎంసీలు వెళ్తున్నాయని చెప్పింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు.మరోవైపు గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. జల వివాదాలపై ఏపీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటటున్నారు. గొడవలు పెట్టుకోవడం కాదు.. చర్చలే తమకు మొదటి ప్రాధాన్యత అంటున్నారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తానే ఆహ్వానిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్క రోజు కాదు.. అవసరమైతే 4 రోజులైనా కూర్చొని చర్చించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. చర్చలపై విమర్శలు వచ్చినా పట్టించుకోనంటున్నారు. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదు. అలాగని ఎవరి కోసమో తమ హక్కులను వదులుకునేది లేదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు.బనకచర్లపై కేంద్రాన్ని సంప్రదించక ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేదే కాదన్నారు. ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారిందన్నారు. చర్చల ద్వారానే నీటి వివాదాల పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రుల స్థాయిలో చాలా అంశాలపై చర్చించామన్నారు. నీళ్ల పంచాయితీపై జూలై 6, 7 తేదీల్లో మళ్లీ ఢిల్లీకి వెళ్తానని రేవంత్ అన్నారు.ఇక బీఆర్ఎస్‌పైనా విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో గెలుపు కోసం గోదావరి నీటిపై రాజకీయం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అధికారం పోయిన అసహనంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కాళేశ్వరానికి సంబంధం లేదన్నారు. తెలంగాణకు కేసీఆర్, హరీష్‌రావు అన్యాయం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలన్నారు రేవంత్. ఇప్పటి వరకు రూ.98వేల 902 కోట్ల బిల్లులు చెల్లించాంమని.. ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

## ఢిల్లీలో ఉండే మోడీ అయినా.. గల్లీలో ఉండే కేడీ అయినా

# రండీ తేల్చుకుందాం..

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సవాల్



హైదరాబాద్,జులై 4 :ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రావాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో రూ.9వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా చెప్పుకొచ్చారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణ మాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు సీఎం. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ.9వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సామాజిక న్యాయ విజయ భేరి సభలో సీఎం ఈ మేరకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీజేపీకి అధ్యక్షురాలిగా నిర్మలా సీతారామన్?



న్యూఢిల్లీ, జులై 4: బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి ఈసారి మహిళను వరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శుక్రవారం నుంచి ఢిల్లీలో జరుగుతున్న ఆర్ఎస్ఎస్ సమావేశంలో బీజేపీ అధ్యక్ష పదవిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. బీజేపీ మహిళా అధ్యక్షురాలిగా నిర్మలా సీతారామన్ పేరు ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే, మహిళా అధ్యక్షురాలి రేసులో నిర్మలతో పాటు పురందేశ్వరి వనతి శ్రీనివాసన్‌ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇటీవల జేపీ నడ్డా, బీఎల్ సంతోష్‌తో నిర్మలా సీతారామన్ భేటీ అయిన విషయం తెలిసిందే. ఢిల్లీలో నేటి నుంచి మూడు రోజుల పాటు ఆర్ఎస్ఎస్ సమావేశాలు జరుగనున్నాయి. ఇందులో బీజేపీ అధ్యక్ష పదవికి సంబంధించి చర్చించనున్నట్లు సమాచారం. దీంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా.. ఈసారి బీజేపీ అధ్యక్ష పదవిని మహిళకు అవకాశం ఇస్తే బాగుంటుందని బీజేపీలో కొందరు నేతల మాట. ఈ క్రమంలో ఎవరిని బీజేపీ అధ్యక్ష పదవి వరిస్తుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. బీజేపీ అధ్యక్షురాలి రేసులో ప్రస్తుత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. నిర్మల పేరు దాదాపుగా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిర్మలతో పాటు రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, తమిళనాడుకు చెందిన వనతి శ్రీనివాసన్ పేర్లు ప్రచారంలో ఉన్నట్లు సమాచారం. నిర్మల పేరు ఖరారు కానీ పక్షంలో బీజేపీ అధ్యక్ష పదవిని ఈసారి దక్షిణాదికి ఇవ్వాలని ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దక్షిణాదికి చెందిన పురందేశ్వరి, వనతి శ్రీనివాసన్ పేర్లు ఖరారయ్యే ఛాన్స్ ఉంది. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దక్షిణ కోయంబత్తూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వనతి శ్రీనివాసన్ గెలుపొందారు. కమల్ హాసన్‌ను ఓడించి మరీ వనతి ఎమ్మెల్యే అయ్యారు. 2020లో బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలిగా ఆమె నియమితులయ్యారు. 2022లో బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా కూడా నియమితులయ్యారు. అనేక బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వహించిన నేపథ్యంలో వనతి శ్రీనివాసన్ కూడా బీజేపీ అధ్యక్ష పదవి లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## ఎవ్వరు వెళ్లిపోయినా పార్టీకి పోయేదేం లేదు..!

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు




**తొవ్వ, ప్రతినిధి. జులై 04**

తెలంగాణ బీజేపీలోని అసమ్మతి నేతలపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీలో ఎంత పెద్ద నాయకుడు అయినా పార్టీ సిద్ధాంతానికి, క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. పార్టీ నిబంధనలను, క్రమశిక్షణను మీరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదని, ఎవరు పార్టీ నుంచి వెళ్లిపోయినా పెద్ద నష్టమేం లేదని తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు బల్ రాజ్ మదోక్ కూడా పార్టీ నియమాలను మీరితే సస్పెండ్ చేశారనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అయితే ఇటీవల పార్టీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ గురించే రామచందర్ రావు పరోక్షంగా ఈ వ్యాఖ్యలు అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే: ఖర్గే

### వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటి

హైదరాబాద్, జులై 04: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ రాష్ట్రానికి మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించారన్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ ప్రధానిగా భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు.



# ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

- దేశం కోసం ప్రాణాలర్పించిన సీతారామరాజు

- బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ వీరుడు,- అల్లూరి కిషోర్ వర్మ



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 4,**

దేశం కోసం ప్రాణాలను అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అల్లూరి కిషోర్ వర్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో అల్లూరి వారసులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మన్యం ప్రజలు బ్రిటిష్ పాలకుల పరిపాన బానిసత్వం నుండి విముక్తి కోసం పోరాడి బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ వీరుడు మన్యం సూర్యుడు అని ఆయన కొనియాడారు. భారత స్వాతంత్ర చరిత్రలో అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం గా నిలిచినట్లు ఆయన తెలిపారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలను పనంగా పెట్టిన యోధుడు అల్లూరి అని అన్నారు. కేవలం 27 సంవత్సరాల వయసులోనే నిరక్షరాస్యులు నిరుపేదలు అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యం అనే మహాశక్తిని ఢీకొని వారిని గడగడ లాడించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వీరభద్రరావు. అల్లూరి శ్రీనివాసరావు. అల్లూరి వివేకానంద వర్మ. అల్లూరి రాధా. మాజీ ఎంపీటీసీ అర్జున్. పంచాయతీ కార్యదర్శి మనీన్. తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ పరామర్శ

### అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేత

**తొవ్వ, కేసముద్రం,జూలై 04:**

కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన బబ్బురు రవి భార్య యాక లక్ష్మి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఇటీవల మరణించగా మృతురాలి కుమారుడు కార్తీక్, కుమార్తె సుష్మలను శుక్రవారంవారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలు యాక లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఘన నివాళులర్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి 1 క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీ కెఎస్ మండల అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ గంధసిరి సోమయ్య, మోడం రాజు,ఈర యాదమ్మ,సింగని మల్లేష్,షేక్ జానీ, గంగపురపు వెంకన్న, గంధం సంతోష్,షేక్ సైదులు,,వెంకన్న, విజేందర్,కృష్ణ, సాంబయ్య,,యాకన్న, సతీష్,రవి,హరీష్,రఫీ, ఆశా,హర్షిత్,విజేందర్, రవి,కిషన్,అరవింద్, విజేందర్, సోమయ్య, ప్రణయ్, రంగయ్య, సద్దాం,మొగిలి,సత్యం, సుధాకర్,రాము,రమ, జ్యోతి,శ్రావణి, జయమ్మ, శోభ, ఫాతిమా,కొమురమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి

### -జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.



**బయ్యారం,తోవ్వ,జులై 4.**

బయ్యారం గాంధీ సెంటర్ లో తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రక అవసరమని,నైజాం రజాకార్లు భూస్వాములకు వ్యతిరేకంగా భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఆయుధాలు చేతబట్టి దళాలుగా ఏర్పడి తిరుగుబాటు చేశారన్నారు. వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో భూస్వామ్య దోపిడీ,కౌలు సమస్య,వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా భారీ ఎత్తున జరిగిన ర్యాలీ సందర్భంగా భూస్వాములు ఆ ర్యాలీపై కాల్పులు జరుపగా దొడ్డి కొమరయ్య వీరమరణం చెందాడు. 1946ు1951 వరకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రజాకారులకు వ్యతిరేకంగా సాగిందని ఫలితంగా మూడు వేల గ్రామాల విముక్తి జరిగి10 లక్షల ఎకరాల భూమి నీ పేదలకు పంచారన్నారు . ఈ క్రమంలో అనేక ప్రాంతాలలో చాలామంది అమరత్వం పొందారన్నారు. బయ్యారం ప్రాంతంలో బండ్లకుంట గ్రామంలో రజాకారులు,భారత సైన్యం కలిసి దామినేని వెంకటేశ్వరరావు,కంచర బుచ్చిమల్లు,కంబాల చంద్రయ్య, అనేక మందిని కాల్చి చంపారని వారి అమరత్వం వృధా కాదని ఈ నేపథ్యంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులను త్యాగాలను నెమరు వేసుకుంటూ జరిగేటటువంటి ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం ,ఏపూరి వీరభద్రం,నేతకాని రాకేష్,ఎస్కె యాకూబ్ పాషా,కొదుమూరి నాగేశ్వరరావు ,బి రెడ్డి సంఘయ్య,వీరబోయిన ఐలయ్య, పొన్నం రమేష్ మురళి,సోమవరపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు అందుబాటులో సరిపడా యూరియా

## ఈనెల 15 లోపు సభ్యత్వ నమోదు చేసుకోవాలి

### సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: జూలై 04**

రామన్నపేట మండలంలో యూరియా కొరత ఉన్నదని అపోహలు వస్తున్నందున రైతులు నమ్మి అధైర్య పడోద్దని మండలానికి సరిపడా యూరియా సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రామన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సభ్యత్వం కావలసినవారు ఈనెల 15వ తారీకు చివరి తేదీ అని ఆలోపు తగు పత్రాలు జత చేసి కోరారు. గవర్నమెంట్ నిర్ణయించిన 1150 రూపాయల రుసుముతో పాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్ జతచేసి రామన్నపేట సింగిల్ విండో ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావు ని సన్మానించిన రామన్నపేట బిజెపి నాయకులు

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జులై 04**



భారతీయ జనతా పార్టీ నూతనంగా ఎన్నిక కాబడ్డ రాష్ట్ర రథసారధి రాంచందర్ రావు ని హైదరాబాదు వారి గృహంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి నేతృత్వంలో భాజపా నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కటుకూరి బిక్షపతి, కొమ్ము యాదయ్య, నకీరకంటి సుదర్శన్, కోనూరు సుధాకర్, గుండాల అంజయ్య, రాజన్నగారి రమేష్, డోగిపర్తి భాస్కర్, కోడారి వెంకటేష్ యాదవ్ ,గుంటోజు కృష్ణమాచారి, తాటిపాముల లింగస్వామి, ఏలూరు రవి, సూర్వి హరిబాబు, యాదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జయంతి వేడుకలు

### బిబివాక్చాతుర్యం గల మహానాయకుడు - తాసిల్దార్ విజయ



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 4,**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వాక్చాతుర్యం గల మహానాయకుడు కొణిజేటి రోశయ్య అని తాసిల్దార్ విజయ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి రోశయ్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని సూచించడంతో ఈరోజు మాజీ ఆర్థిక మంత్రి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గణేష్. రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నెల్లూరు రవికుమార్. లక్ష్మీ రెడ్డి. మల్లారెడ్డి. బుచ్చి రాములు. సృజన. అరుణ. హర్షద్ పాషా. ఉదయ భాస్కర్. ప్రతాప్. లలిత. సాందాని. ఏ లలిత. సర్వేయర్ ధనలక్ష్మి. మురళి. లవన్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకవర్ధినిలో మహనీయుల వర్ధంతి



**తొవ్వ, కేసముద్రం, జూలై 04:**

మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం స్వామి వివేకానంద, దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికత విశిష్టతను హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దార్శనికుడు స్వామి వివేకానంద అన్నారు. తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరి పోసిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య అని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకొని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్క విద్యార్థి నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య

## రాష్ట్రానికి గొప్ప సేవలు అందించారు

### -బయ్యారం తహశీల్దార్ నాగరాజు



**బయ్యారం,తోవ్వ,జులై 4.**

ముఖ్యమంత్రి గా,రాష్ట్ర గవర్నర్ గా,ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్య మంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,రెవిన్యూ సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.

# సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడం దుర్మార్గపు చర్య

**-కాంగ్రెస్ ఆరు హామీలు,420 డ్రామాలు..! -మాజీ శాసనసభ్యులు భానోత్ హరిప్రియ నాయక్.**





**బయ్యారం,తోవ్వ, జులై 4.**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నుండి ఇల్లందు నియోజకవర్గానికి నీరు అందించేందుకు డిపిఆర్ తయారుచేసి 3200 కోట్లు నిధులు కేటాయించి ఉన్నామని దాన్ని పరిగణలోకీ తీసుకోకుండా డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడంపై ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు.శుక్రవారం బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ నుండి నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా బయలు దేరి తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని గత బిఆర్ఎస్ పాలనలో మండలంలో 600 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. వీరి పాలనలో నర్సా తండా,తీత్రి తండా గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వలేదని అన్నారు.బయ్యారం పెద్ద చెరువు కు దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీరు తెస్తామని చోటామోటా నాయకులు ప్రగల్బాలు పలుకుతున్నారని,ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మన కళ్ళ ముందు నుండి నీటిని తరలిస్తూ ఇల్లందు నియోజకవర్గాన్ని ఎడారిగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, దీనిపై మాట్లాడవలసిన స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని మండిపడ్డారు.మున్నేరు ప్రాజెక్టు డ్యాం కు 160 కోట్లు కెటాయించి నిర్మాణాలు చేయాలని మంత్రి పొంగులేటి నీటిని పాలేరుకు తరలించాలని చూస్తున్నారని, ఇక్కడ రైతులు ఏమైపోయినా పర్వాలేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వారైనా దీనిపై నోరు మెదపడం లేదని,గత డీపిఆర్ కు నిధులు మంజూరు చేయాలని,లేనియెడల దశలవారీగా రైతుల మద్దతు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ నాయకులను నిద్రపోనివ్వమని అన్నారు. మండలంలో 2023 లో 9 కోట్ల నిధులతో పలు పనులకు మంత్రి శంకు స్తాపనలు చేస్తే,నేటి కాంగ్రెస్ చోటా,మోటా నాయకుల తప్పుడు మాటలు విని,మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆవే పనులకు శిలా ఫలకాలు ఆవిష్కరించడం జనం నవ్వు కుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు క్షేత్ర స్థాయిలో అమలు కాలేదన్నారు,పంచాయతీ ల పాలన పడకేసిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టి మూడోసారి రైతుభరోసా వేశారని ఆరోపించారు .బూటకపు మాటలతో ప్రజలు విసిగిపోయారని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవడం ఎవరు ఆపలేరని అన్నారు.మండలంలోని ఏజేన్సి గ్రామాలకు బస్ సౌకర్యం గురించి ఎమ్మెల్యే నోరు ఎందుకు మేదపడం లేదని అన్నారు.అనంతరం పలు సమస్యలపై మాజీ జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తహశీల్దార్ నాగరాజు కు వినతిపత్రం అందించారు.అనంతరం గంధంపల్లి గ్రామంలో బిగ్ టీవి రిపోర్టర్ నర్సింహారావు పై ఈ మధ్య కాలంలో దాడి జరిగిన విషయం తెలుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి,మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు,లక్ష్మణ్ నాయక్,మురళీకృష్ణ, ఐలయ్య,సంపత్ యాదవ్,భద్రయ్య,ఉదయ్,చంద్ర మౌళి, సింగారం శ్రీను, గంగుల సత్యనారాయణ,జెర్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను విజయవంత చేయాలి

**- భద్రాది కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని హాజరు - వంద ఏళ్లు కలిగిన కమ్యూనిస్టు పార్టీ,**

**- బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న పార్టీ - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,**

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 4,**



మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో నేడు జరుగు జిల్లా మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొంటారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభకు మూడు వేల మంది మహాసభలో పాల్గొంటారని అన్నారు. జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యక్రమాలు సమీక్షించి, మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే కార్యకలాపాలు రూపొందించి, కేంద్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. కేంద్రంలో గత పది సంవత్సరాలుగా పాలనగావిస్తున్న బిజెపి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగామని గొప్పలకు పోవడం కాదు. తమ పాలనలో మునిపెన్నడూ లేని విధంగా నలభై శాతం సంపద కేవలం ఒక శాతం కుబేర్ల చేతిలో పెట్టడంతో దేశంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగి ఆకలి, అనారోగ్యం, దారిద్ర్యం, పేదరికం, నిరుద్యోగం లో ప్రపంచ రికార్డు సృష్టించడం సిగ్గు చేటన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మున్నేరు, ఆకేరు జలాలను సద్వినియోగం చేయాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు స్థాపించి, మహబూబాబాద్, కురవి ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, రాంపురం హై లెవెల్ బ్రిడ్జి కొత్త మండలాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు, నేడు కురవిలో ఉదయం 10 గంటలకు వెయ్యి మందితో కురవి గ్రామపంచాయతీ నుంచి భారీ బహిరంగ సభ వరకు ప్రదర్శనను నిర్వహిస్తామన్నారు. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. నేడు జరగబోయే మహాసభకు మేధావులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, పట్టణ కార్యదర్శి తురక రమేష్, కన్నె వెంకన్న, దూది కట్ల సారయ్య, కొమరయ్య, బుర్ర సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు
# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

**- జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, సీనియర్ నాయకులు బి వెంకన్న.**

**- తొర్రూరులో జిఎంపిఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సభ.**

**తోవ్వ, తొర్రూరు జులై 04**



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం గొల్ల కురుమలే కాకుండా సబ్బండ వర్గాల ప్రజలు కృషి చేయాలని, దొడ్డి కొమురయ్య ఉద్యమస్ఫూర్తితో గొల్ల కురుమ యువత తమ హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీ.ఎం.పీ.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం సీనియర్ నాయకులు బొమ్మనబోయిన వెంకన్న లు పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమ్మనబోయిన యాకయ్య, బొమ్మనబోయిన వెంకన్న లు సంయుక్తంగా మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య అమరత్వం తెలంగాణ సాయుధ పోరాటానికి మరింత ఉద్యమాన్ని రగిలించిందని... తెలంగాణ సాయుధ పోరాటంలో ఓ గొల్ల కురుమ యువ నాయకుడు దొడ్డి కొమరయ్య ముందు నడిచి అమరత్వం పొందడం మన గొల్ల కురుమల అందరికీ గర్వకారణమని... వారి బాటలో పయనిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఒక గొల్ల కురుమలకే కాకుండా దొడ్డి కొమరయ్య తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు ఆయన అమరత్వం బాసటగా నిలిచిందని.... అణగారిన వర్గాల కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం భూమి బుట్టి పేద ప్రజల విముక్తి కోసం అమరుడయ్యాడని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, నూకల హరీష్, జిఎంపిఎస్ తొర్రూరు మండల కార్యదర్శి మద్దెల రాజు, ఉపాధ్యక్షులు సర్వి నగరాజు, ఎర్రం రాజు, సహాయ కార్యదర్శి పెద్దబోయిన కుమార్, గిరిజన సంఘం నాయకులు భీమా నాయక్, బహుజన సామాజిక కార్యకర్త మాలోత్ సురేష్ బాబు, ఎస్సీ సామాజిక కార్యకర్త, జర్నలిస్టు వెల్తూరి పూర్ణచందర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, జర్నలిస్టు పున్నం సారయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కొండ వెంకన్న, వృత్తి ప్రజా, కుల గొల్ల కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న పిలుపునిచ్చిన రైల్ రోకో కు న్యాయవాదుల మద్దతు



తెలంగాణ జాగృతి లీగల్ సెల్ కన్వీనర్ నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం తన నివాసంలో ఆవిష్కరించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**, తోవ్వ,మహబూబాబాద్, జూలై -04:**

మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి , కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మాజీ ముఖ్య మంత్రి కి నివాళిమాజీ ముఖ్య మంత్రి రోషయ్య కు ఘన నివాళి అర్పించారు.మాజీ ముఖ్య కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు.మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్అధికారిఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఉద్యానవన అధికారి మరియన్న, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్, ఐడిఓసి లోని అన్ని విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీ జయప్రదం చేయండి :-CITU

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జులై 04**



నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై జులై 9 జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయాలని సిఐటియు వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో జులై 6 ఆదివారం రోజున వలిగొండ మండల కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీలో కార్మికులు పె ద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. ఈరోజు వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో హమాలి కార్మిక సంగం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టం రద్దు చేసింది వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు ను తీసుకవచ్చింది. 1991 తర్వాత దేశంలో అమలు జరిపిన నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్ట పడ్డాయి. 2014 తర్వాత కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతం అమలు చేస్తున్నది. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు వాళ్ల ప్రయోజనాల కోసం, లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకు ఈ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది. దీనికి వ్యతిరేకంగా జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, మల్లేశం, కిష్టయ్య, ఐలయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు



# ఫిష్ వెంకట్‌కి ప్రభాస్ సాయం..

## ఆపరేషన్‌కి అవసరమైనంత సాయం చేస్తా !






తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన కామెడీతో ప్రేక్షకులకి దగ్గరైన నటుడు ఫిష్ వెంకట్. వీవీ వినాయక్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'ఆది' సినిమాలో "తొడకొట్టు చిన్నా" అనే డైలాగ్‌తో గుర్తింపు పొందిన వెంకట్, ఆ తరువాత వరుసగా అనేక టాప్ హీరోల సినిమాల్లో తనదైన కామెడీ టైమింగ్‌తో మంచి పేరు సంపాదించుకున్నారు. అయితే ఇటీవల ఆయన ఆరోగ్యం ఏమంత బాగుండడం లేదు. వెంకట్ గత 9 నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చికిత్స తీసుకుంటున్నారు. ఇటీవల పరిస్థితి మరింత విషమించడంతో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఆయన కిడ్నీ సంబంధిత సమస్యలతో పాటు షుగర్, బీపీ వంటి వ్యాధులతోనూ బాధపడుతున్నారు. గతంలో, ఆయన గాంధీ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నప్పుడు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఆ సమయంలో ఆయన కోలుకున్నారు. కొంతకాలం ఆరోగ్యంగానే ఉన్నారు. ఈ మధ్య మళ్లీ తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స తీసుకుంటున్నాడు. ఫిష్ వెంకట్ చికిత్స కోసం సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన భార్య, కూతురు వేడుకుంటున్నారు. వైద్యుల ప్రకారం, ఫిష్ వెంకట్‌కు సరైన చికిత్స అందిస్తే, ఆయన బతికే అవకాశం ఉంది. ప్రస్తుతం, కిడ్నీ సమస్యకు డయాలసిస్ చేయించుకుంటున్నారు, అయితే ఆయన పరిస్థితి మరింత క్షీణించింది. ఫిష్ వెంకట్‌ను బతికించేందుకు కిడ్నీ మార్పిడి తప్పనిసరిగా చేయాలి. అలా చేయగలిగితే ఆయన బతికే అవకాశాలు ఉండవచ్చు అని వైద్యులు చెప్పారు.ఇక తాజాగా వెంకట్ కూతురు మీడియాతో మాట్లాడుతూ.. నాన్న బ్రతకాలంటే కిడ్నీతప్పనిసరిగా మార్చాలి. మా ఇంట్లో వాళ్ల బ్లడ్‌తో నాన్నది మ్యాచ్ కావడం లేదు. కిడ్నీ మార్పుకి రూ.50లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అయితే అంత మొత్తం చెల్లించేందుకు ప్రభాస్ సిద్ధంగా ఉన్నారని వెంకట్ కూతురు తెలిపింది. ప్రభాస్ అసిస్టెంట్ కాల్ చేసి కిడ్నీ ఇచ్చే దాత ఎవరైన ఉంటే ఏర్పాట్లు చేసుకోండి. ఆపరేషన్‌కి కావల్సిన డబ్బులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు ఫిష్ వెంకట్ కూతురు తెలిపింది.

## జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మనీలాండరింగ్ కేసులో తనపై దాఖలైన ఎఫ్ఐఆర్, ఈడీ ఛార్జిషీట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో జాక్వెలిన్ క్రిమినల్ విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ కేసుపై ఈడీ తరఫు న్యాయవాది తమ వాదనలు వినిపిస్తూ, ప్రత్యేక కోర్టు ఇప్పటికే ఛార్జిషీటును విచారణకు స్వీకరించిందని, ప్రాథమికంగా ఈ కేసులో నేరం జరిగిందని నిర్ధారించిందని కోర్టుకు తెలిపారు. ట్రయల్ కోర్టు ఇచ్చిన ఈ ఉత్తర్వులను జాక్వెలిన్ సవాలు చేయలేదని, కాబట్టి ఆమె పిటిషన్ విచారణకు అర్హం కాదని ఈడీ పేర్కొంది. సుకేష్ చంద్రశేఖర్‌తో సంబంధం ఉన్న రూ. 200 కోట్ల మనీలాండరింగ్ కేసులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ నిందితురాలిగా ఉంది. రాన్ బాక్సీ మాజీ ప్రమోటర్ల భార్యల నుంచి సుకేష్ చంద్రశేఖర్ మోసపూరితంగా రూ. 200 కోట్లు వసూలు చేశాడన్న ఆరోపణలపై ప్రస్తుతం జైలులో ఉన్నాడు. ఈ అక్రమ సొమ్మును హవాలా మార్గాల ద్వారా తరలించి, షెల్ కంపెనీలలో పెట్టుబడులు పెట్టేందుకు సుకేష్, అతని భార్య లీనా పౌలోస్ ప్రయత్నించారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ కేసు విచారణ కొనసాగుతుంది.

## 'పుష్ప 2' రికార్డు బ్రేక్ చేసిన 'హరి హర వీరమల్లు'..




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు నిన్నటినుంచి సంబరాలు చేసుకుంటున్నారు. చాలా రోజులుగా ఫ్యాన్స్ ఎదురుచూసిన హరిహర వీరమల్లు ట్రైలర్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే అద్భుతమైన రికార్డులను సృష్టించి టాలీవుడ్‌లో సరికొత్త చరిత్రను లిఖిస్తుంది. ఇప్పటివరకు 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన ట్రైలర్‌గా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 పేరిటా ఈ రికార్డు ఉండగా.. ఇప్పుడది హరి హర వీరమల్లు సొంతం చేసుకుంది. ఈ చిత్రం కేవలం 24 గంటల్లో తెలుగులో మాత్రమే 48 మిలియన్లకు పైగా (4.8 కోట్ల) వ్యూస్ సాధించి, తెలుగు చిత్ర పరిశ్రమలో 24 గంటల్లో అత్యధిక వ్యూస్ పొందిన ట్రైలర్‌గా నిలిచింది. అలాగే అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్ 61.7 మిలియన్లకు పైగా (6.17 కోట్ల) వ్యూస్ సాధించిందని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. దీంతో టాలీవుడ్ చరిత్రలో ఈ రికార్డు సాధించిన మొదటి చిత్రంగా హరి హర వీరమల్లు రికార్డులకెక్కింది.

## 18 ఏళ్ల వయస్సులో ఫస్ట్ టాటూ..

### అతను పెళ్లి చేసుకుంటాడనే వేసుకున్నానన్న సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఈ మధ్య సినిమాల కన్నా కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఫ్యాన్స్‌ని అలరిస్తుంది. నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకున్న సమంత అనూహ్యంగా అతని నుండి విడిపోవడం అభిమానులని చాలా బాధించింది. చూడ చక్కటైన జంట విడిపోవల్సిన పరిస్థితి ఏంటి అనే దానిపై చాలా మంది ఆరాలు తీసారు కాని ఇప్పటి వరకు దానిపై క్లారిటీ లేదు. ప్రస్తుతం సమంత రాజ్ నిడిమోరుతో డేటింగ్‌లో ఉందని త్వరలో ఆయనని రెండో వివాహం చేసుకోనుందంటూ ప్రచారం నడుస్తుంది. అయితే సమంత గురించి ఈ మధ్య నెట్టింట జోరుగా చర్చలు నడుస్తున్నాయి. అమ్మడికి సంబంధించి ఏదో ఒక విషయం హాట్ టాపిక్ అవుతుంది. తాజాగా సమంత టాటూకి సంబంధించిన వార్త ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.సమంత ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో, తన మొదటి టాటూ గురించి మాట్లాడింది. "నేను 18 ఏళ్ల వయసులో టాటూ వేసుకున్నా. అప్పుడంటే నేను ప్రేమలో ఉన్నాను, ఆ వ్యక్తినే పెళ్లి చేసుకుంటానని భావించా. అందుకే టాటూ వేసుకున్నాను. అయితే, ఆ టాటూ ఇప్పుడు ఎక్కడ ఉందో చెప్పనని స్పష్టం చేసింది . ఆ వివరాలు చెప్పడం ఇష్టం లేదని కూడా పేర్కొంది. అదే సమయంలో ఎవరిని ప్రేమించారో కూడా చెప్పలేదు. ప్రస్తుతం సమంత కామెంట్స్ మాత్రం సోషల్ మీడియాలో ఫుల్ గా వైరల్ అవుతున్నాయి. గతంలో సమంత మెడ వెనుక ' టాటూ వేయించుకున్న విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజుల క్రితం ఓ వీడియోలో టాటూ కనిపించలేదు. దాంతో అందరు ఆ టాటూ చెరిపేసింది అనుకున్నారు. కాని ముంబైలో జిమ్ నుండి బయటకు వస్తున్న సమయంలో తీసిన ఫోటోలలో ఆ టాటూ ఇంకా స్పష్టంగా కనిపించింది. సమంత తన శరీరంపై మొత్తం మూడ్ టాటూలను వేసుకున్నారు. అనే టాటూ 'మూవీకి గుర్తుగా , నాగ చైతన్యకు సంబంధించి ప్రేమకి గుర్తుగా ఓ టాటూ, బాణాల టాటూ ఒకటి వేయించుకుంది. ఇది "మీ స్వంత వాస్తవికతను సృష్టించుకోండి" అనే భావాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక సమంత సినిమాల విషయానికి వస్తే నిర్మాతగా మారి 'శుభం' సినిమా చేసింది. ఇందులో క్యామియో పాత్రలో నటించి మెప్పించింది. ప్రస్తుతం "మా ఇంటి బంగారం" చిత్రంలో నటిస్తోంది, అలాగే "రక్త్ బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ చేస్తుంది.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146